batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

28 ఆగస్టు 2026
శుక్రవారం

## గవర్నర్‌ను పరామార్శించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరబాద్, బతుకమ్మ:అనారోగ్యంతో హైటెక్ సిటీలోని యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరామర్శించారు. గురువారం యశోధా అసుపత్రిలో గవర్నర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి గారి వెంట ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఉన్నారు.



## బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు

# గుంటనక్క కుట్ర

- మెదక్ ఎమ్మెల్యేలతో రహస్య మంతనాలు..
- కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచే ప్రయత్నం
- అటు గుంపుమేస్త్రీ ఇటు బీజేపీతో దోస్తానా?
- మంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రా వ్యాపార సంస్థలతో రూ. వేల కోట్ల పాల వ్యాపారం
- గుంటనక్క, గుంపు మేస్త్రీ మధ్య లండన్‌లో లలూచీ
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడుతూ ఆంధ్రా
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

02



హైదరాబాద్, బతుకమ్మ : బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్క (హరీష్ రావు) తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటుకు ముందు కేటీఆర్, హరీష్ రావులను టార్గెట్ చేసిన కవిత ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి లండన్ పర్యటన జరిపిన నేపథ్యంలో మరోసారి రాష్ట్ర రాజకీయాలను షేక్ చేస్తూ బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ కు చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచిన మాదిరిగా కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచేందుకు హరీష్ రావు తెరవెనుక కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. మెదక్ ఎమ్మెల్యేలతో ఇటీవలే రహస్య మంతనాలు సాగించాడని...కేసీఆర్ వారసత్వం కేటీఆర్ కు రావద్దని వారితో అన్నాడని చెప్పారు. అటు బీజేపీతోనూ, ఇటు గుంపు మేస్త్రీ తోనూ హరీష్ రావుకు లాలూచీ ఉందన్నారు. ఇక రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి ఆంధ్రా ఏజెంట్ గా మారడని విమర్శించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల బాగు కోసం పనిచేయకుంటే ఊరుకోమని హెచ్చరించారు.

# మీర్ ఆలం చెరువు పనులను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి





హైదరబాద్, బతుకమ్మ:హైదరాబాద్ మీర్ ఆలం ట్యాంక్‌ను ప్రముఖ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా సాగుతున్న పనులను ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ సాగుతున్న పనులను ఒక్కొక్కటిగా పరిశీలించారు. అత్యుత్తమ డిజైన్లతో పర్యాటకులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. కొనసాగుతున్న పనులపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ద్వారా అధికారులు వివరించారు. ప్రణాళికలను పూర్తిగా పరిశీలించిన తర్వాత ముఖ్యమంత్రి గారు అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ట్యాంక్ చుట్టూ జరుగుతున్న అభివృద్ధి పనులను ఓపెన్-టాప్ జీపులో ప్రయాణించి ఆ ప్రాంతాన్ని మొత్తంగా పరిశీలించారు. మీరాలం చెరువుపై నిర్మిస్తున్న సస్పెన్షన్ బ్రిడ్జ్ పనులను భారీ క్రేన్ సహాయంతో పైకి వెళ్లి చూశారు. చెరువులోకి మురుగు నీరు చేరకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే చెరువు నుంచి మూసీలోకి వరద నీరు వెళ్లేలా నాలాను విస్తరించాలని చెప్పారు. పర్యాటకులు చెరువులో వాటర్ స్పోర్ట్స్ కోసం డిజైన్ చేయాలని, చెరువు మధ్యలో ఉన్న ఐలాండ్‌లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని చెప్పారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్నందున మీరాలం చెరువును, పరిసర ప్రాంతాలను పర్యాటకులకు ఆకట్టుకునేలా ఏర్పాట్లు జరగాలని సూచించారు.ముఖ్యమంత్రి ఆకస్మిక పర్యటన సందర్భంగా మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స ఉన్నతాధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# సీపీఎస్ వర్సెస్ ఓపీఎస్

- రసవత్తరంగా పీఆర్ టీయూ ఎన్నికలు
- మండలాల కార్యవర్గాల ఎన్నికలు పూర్తి
- 30న జిల్లా కార్యవర్గ ఎన్నికలు

నిజామాబాద్, బతుకమ్మ : ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్ టీయూ) ఎన్నికలు కోలాహలం మొదలైంది. 2026-28 సంవత్సరాలకు సంబంధించి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు కసరత్తు మొదలైంది. ఇప్పటికే మండలాల వారీగా కార్యవర్గం ఎన్నికల ప్రక్రియ దాదాపు కొలిక్కి వచ్చింది. జిల్లాలోని 366 మంది పీఆర్ టీయూ మండలాల బాధ్యులకు ఓటు హక్కు ఉండగా వారు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం దాదాపు ఖరారు అయింది. ఇప్పటి వరకు ఒక లెక్క ఇక నుంచి ఒక లెక్క అన్న చందంగా ఎన్నికల ప్రక్రియ జరుగుతుంది. పీఆర్ టీయూకు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఘన చరిత్ర ఉంది. పీఆర్ టీయూ స్థాపన మొదలుకుని జాతీయ స్థాయి ఉపాధ్యాయ సంఘాలలో పీఆర్ టీయూ పక్షాన చాలా మంది కీలక పాత్ర పోశించారు. జిల్లాకు చెందిన మోహన్ రెడ్డి టీచర్ ఎమ్మెల్సీగా పని చేసి రాష్ట్ర రాజకీయాల్లోనూ తనదైన గుర్తింపు సాధించారు.ఆయన తర్వాత కిరణ్ కుమార్, బేరెల్లి కమలాకర్ లు క్రీయశీలపాత్ర పోశించారు.

02

## పబ్లిక్ ప్రాపర్టీ డామేజ్ క్రిమినల్ కేసుల న్యాయ విచారణ ఆయా జిల్లాల సెషన్స్ కోర్టులకే...!

- 33 జిల్లాల ప్రిన్స్ పల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులు, అదనపు జిల్లా సెషన్స్ కోర్టులను "స్పెషల్ కోర్టులుగా ప్రకటిస్తూ " తెలంగాణ ప్రభుత్వ రాజపత్రం " జారీ
- నోటిఫికేషన్ జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డి
- కామారెడ్డి అదనపు జిల్లాకోర్టు కు బదిలీ కానున్న పిడిపిపి కేసులు
- 33 జిల్లాల న్యాయ పరిధిలో ఉన్న పిడిపిపి కేసులు అక్కడనే న్యాయ విచారణ చేయడానికి వీలుగా హైకోర్టు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తుంది

05

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి భేటీ

నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ



02




# గర్జించిన ఉద్యోగులు

- ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు
- ధర్నాచౌక్‌లో మహాధర్నా
- ప్రభుత్వ డిమాండ్లు పరిష్కరించకపోతే
- ఆందోళన తప్పదు

07

# బీఆర్‌ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్క కుట్ర

**బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్ర**

చేరదీసి రాజకీయ బిక్ష పెట్టిన కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచేందుకు హరీష్ రావు సిద్ధమయ్యాడని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తిన్నింటి వాసాలు లెక్కపెడుతూ బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకోవాలని కుట్ర చేస్తున్నాడన్నారు. తాను ఏదీ ఆధారాలు లేకుండా మాట్లాడనని...ఇటీవలే మెదక్ జిల్లా ఎమ్మెల్యేలలతో హరీష్ రహస్య మంతనాలు నిర్వహించాడని కవిత చెప్పారు. ఆ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే ఒకరు తనకు ఈ విషయాలు చెప్పారన్నారు. ఎన్టీఆర్ మాదిరిగానే కేసీఆర్ గొప్ప వ్యక్తి అని కానీ కేసీఆర్ వారసత్వం కేటీఆర్ కు రావద్దని ఆ మీటింగ్ లో హరీష్ రావు కామెంట్లు చేశారనీ చెప్పారు. బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు అటు గుంపు మేస్త్రీతో ఇటు బీజేపీ తో దోస్తానా చేస్తున్నాడన్నారు. బీజేపీ తో హరీష్ రావు దోస్తీకి సంబంధించి తన వద్ద ఆధారాలున్నాయ న్నారు. రాజ్ పుష్ప స్కైవాక్ ఓపెన్ విల్లాస్ లో బీజేపీ ముఖ్యనేతతో హరీష్ రావు తరచూ సమావేశం అవుతున్నారన్నారు. పాలల్లో పసుపు, మిరియాలు వేసుకోని తాగే ఆ నేత గురించి గూగుల్ చేస్తే తెలిసిపోతుందన్నారు. ఆయనతో మీటింగ్ ఉన్న రోజు హరీష్ రావు అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుంటున్నాడని చెప్పారు. ఇప్పుడు తాను బీఆర్ఎస్ లో లేనని ఆ పార్టీ ఎటు పోయిన సరే తనకు సంబంధం లేదని కవిత అన్నారు. కానీ తిన్నింటి వాసాలు లెక్కపెడుతున్న గుంటనక్క గురించి ప్రజలకు తెలియాలనే ఈ విషయం బయటకు చెబుతున్నానన్నారు.

. . . లండన్ లో గుంటనక్క . . గుంపు మేస్త్రీ లాలూచీ బీజేపీ తో మాత్రమే కాకుండా గుంపు మేస్త్రీతోనూ ఈ గుంటనక్కకు లాలూచీ ఉందన్నారు. ఇటీవలే వీళ్లు లండన్ లో రహస్యంగా సమావేశమై అగ్రిమెంట్ చేసుకోని లాలూచీ పడ్డారని చెప్పారు. ఒకవేళ గుంటనక్కతో గుంపు మేస్త్రీకి ఎలాంటి లాలూచీ లేకపోతే ఆయన్ను క్విడ్ ప్రో కో కింద అరెస్ట్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. హరీష్ రావు హెల్త్ మినిస్టర్ గా ఉన్న సమయంలో నారాయణ, చైతన్య కాలేజ్ లకు నెలకు రూ. 5 కోట్ల పాలు పోశారన్నారు. 8 ఏళ్ల పాటు ఆ రెండు సంస్థల ద్వారా 960 కోట్లు దండుకున్నారన్నారు. అంతేకాకుండా కామినేని, యశోద,కిమ్స్ లాంటి కార్పొరేట్ హాస్పిటల్స్ కు కూడా పాలు సరఫరా చేశారన్నారు. ఇదంతా క్విడ్ ప్రో కో కిందకు రాదా అని కవిత ప్రశ్నించారు. గతంలో ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అంశంలో హరీష్ పేరు ఎత్తిన ముఖ్యమం త్రి ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారో చెప్పాలని డిమాండ్ చేశారు. కచ్చితంగా వీరి మధ్య లండన్ లో లలూచీ అయ్యిందన్నారు. ఆ లాలూచీ కి సంబంధించిన వివరాలను టీఆర్ఎస్ తరపున ఒక్కొక్కటిగా బయటపెడతానని కవిత చెప్పారు.

. . . రేవంత్ రెడ్డి ఆంధ్రావాళ్ల చేతిలో బందీ అటు ముఖ్యమంత్రీ రేవంత్ రెడ్డి ఆంధ్రావాళ్ల చేతిలో బందీ అయ్యారని కవిత మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ ఆంధ్రా ఏజెంట్ గా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రహ్మణ పరిషత్ కు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ను ఆంధ్రావాళ్లను నియమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్ గా ఉన్న బసవరాజు శ్రీనివాస రాజు అనే వ్యక్తి పచ్చి తెలంగాణ వ్యతిరేకి అన్నారు. తెలంగాణను ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తికి ఆ పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బ్రహ్మణులలో అర్హులు లేరా అని ప్రశ్నించారు. తెలంగాణ వాదులను, దళితులను ఇష్టానుసారంగా తిట్టిన వ్యక్తికి బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్ పదవి ఇచ్చి దాన్ని రౌడీలకు అడ్డాగా మార్చారని మండిపడ్డారు. అటు యాదగిరి గుట్ట బోర్డు మెంబర్లలో ఆంధ్రా హీరో భార్యకు పదవి కట్టబెట్టారని విమర్శించారు. తెలంగాణ వాళ్ల పైసలతో కట్టిన గుడిలో ఆంధ్రావాళ్లకు పెత్తనం ఎలా ఇస్తారన్నారు. జనసేనకు చెందిన ఓ ఎంపీ కుమారుడు 6 కోట్ల కారు వేసుకోని ఒడిశాకు చెందిన 25 ఏళ్ల అమ్మాయిని గుద్ది చంపితే ముఖ్యమంత్రి పట్టించుకోలేదని కవిత గుర్తు చేశారు. ఆతని మీద నమోదు చేసిన ఎఫ్ఐఆర్ లో తండ్రి పేరు లేదని,అందులో ఎన్నో కాలమ్ లు ఖాళీగా పెట్టారని మండిపడ్డారు. వేరే కేసులలో కూడా ఇదే విధంగా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా అంటూ ప్రభుత్వాన్ని, డీజీపీని ప్రశ్నించారు. ఇలాంటి డొల్ల ఎఫ్ఐఆర్ ను నమోదు చేసినందుకు పోలీసులు సిగ్గుపడాలని కవిత వ్యాఖ్యనించారు. అదే భోదన్ మాజీ ఏమ్మెల్యే షకీల్ కుమారుడు ప్రగతి భవన్ బారికేడ్లను గుద్దితేనే అతని జీవితాన్ని ఆగం చేశారని గుర్తు చేశారు. తెలంగాణకు చెందిన మైనార్టీ నాయకుని కుమారుడైనందుకే అలా చేశారన్నారు. కానీ ఆంధ్రా నాయకుల కొడుకు యాక్సిడెంట్ చేస్తే పట్టించుకోరా అని నిలదీశారు.

. . . అంతటా ఆంధ్రా పెత్తనమే రెడ్ కో ఛైర్మన్ గా, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ గా అటు ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లలో కూడా ఆంధ్రా పెత్తనమే ఉందన్నారు. బయోకాన్ లో తెలుగు మాట్లాడినందుకు 2 వందల మందిని తీసేస్తే ఈ ముఖ్యమంత్రి మాట్లాడడని కవిత అన్నారు. తెలంగాణ జలాలు ఆంధ్రా నాయకుల దోచుకుంటే కూడా ముఖ్యమంత్రికి సోయి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ కూడా కాంట్రాక్టులన్నీ ఆంధ్రా వాళ్లకే ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా ఏజెంట్ గా మారారన్నారు. తెలంగాణ ఇందుకోసమో తెచ్చుకున్నామా అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల సీఎం అమెరికా టూర్ కు కేంద్రం పర్మిషన్ ఇవ్వకపోతే ఆయనకు తెలంగాణ గుర్తుకు వచ్చిందన్నారు. కానీ తెలంగాణకు ఇన్ని నష్టాలు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నిజంగా ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు గా తెలంగాణ వారిని నియమించాలన్నారు. అదే విధంగా తెలంగాణ ప్రయోజనాల కోసం రేవంత్ రెడ్డి పనిచేయాలని సూచించారు.

. . . వ్యవస్థీకృత నేరాలు చేసిన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ పూర్తిగా కాంప్రమైజ్ అయ్యిందని కవిత అన్నారు. పాల వ్యాపారం కోసం హరీష్ రావు, ఆంధ్రా దోస్తులు, రియల్ ఎస్టేట్ బిజినెస్ కోసం కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించటం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫెయిల్ అయ్యిందని ఇక తామే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ అంటోందని కవిత చెప్పారు. కానీ అధికారంలో ఉండగా బీఆర్ఎస్ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిందని కవిత చెప్పారు. ఇరిగేషన్, పాలు వ్యాపారం ఒకరు, రియల్ ఎస్టేట్ ఒకరు, ఇసుక దందాను ఒకరు పంచుకున్నారన్నారు. నేరాలను వ్యవస్థీకృతంగా చేసిన బీఆర్ఎస్ కు మళ్లీ అవకాశం ఇద్దామా అంటూ ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని చెప్పారు. పారదర్శకమైన, అవినీతి లేని, కొత్తవాళ్లకు అవకాశం ఇచ్చేందుకు తాము వచ్చామని కవిత చెప్పారు. తమ పార్టీకి అవకాశం ఇస్తే తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేస్తామని చెప్పారు.

# సీపీఎస్ వర్సెస్ ఓపీఎస్

ప్రస్తుతం జరుగుతున్న జిల్లా ఎన్నికలలో పాల్గొన్న వారు కూడా భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో రాణిస్తామని చెబుతునే ఎన్నికల బరిలో నిలిచారు. నిజామాబాద్ పీఆర్ టీయూ ఎన్నికల్లో ఈసారి కొత్త నినాదం తలెత్తిందనే చర్చ మొదలైంది. సీపీఎస్ వర్సెస్ ఓపీఎస్ గా ఎన్నికలు జరుగడమే అందుకు నిదర్శనంగా చెబుతున్నారు. సీపీఎస్ ఉపాధ్యాయుడిగా ఉన్న అంబెల్లి శంకర్, సీనియర్ అయిన పీజీహెచ్ ఎం మోహన్ రెడ్డితో జిల్లా అధ్యక్ష పదవికి తలపడడమే కారణం. అంబల్లి శంకర్ ప్రైమరీ స్కూల్ లో ఎస్జీటీగా పని చేస్తుండగా మోహన్ రెడ్డి పీజీహెచ్ ఎంగా పని చేస్తున్నారు. మోహన్ రెడ్డి ఇది వరకు ఒకసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రెండుసార్లు జిల్లా అధ్యక్షులుగా పని చేశారు. మూడవసారి అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న మోహన్ రెడ్డికి శంకర్ గట్టి పోటీ ఇస్తున్నాడనే చర్చ జరుగుతుంది. 366 మంది ఓటర్లలో ఎస్ జీటీలు ఎక్కువగా ఉండగా జూనియర్లు అందున సీపీఎస్ టీచర్లు కూడా ఉండడంతో ఈసారి ఎన్నికలు రసవత్తరంగా జరుగుతున్నయని చెప్పాలి. జిల్లాలోని అన్నీ మండలాల పీఆర్ టీయూ బాధ్యుల ఎన్నికలు పూర్తి కావడంతో ఈ నెల 30న ఎన్నికలకు జోరుగా ప్రచారం ఊపందుకుంది. పీఆర్ టీయూ ఎన్నికల్లో తొలిసారి జూనియర్ వర్సెస్ సీనియర్ గా జరుగుతుండడం ఎన్నికలు ఉత్కంఠ రేపుతున్నాయి. జిల్లా అధ్యక్షులుగా మోహన్ రెడ్డి, అంబెల్లి శంకర్ లు పోటీ పడుతుండగా ప్రధాన కార్యదర్శి పదవికి మాజీలు వెంకటేశ్వర్ గౌడ్, గంగోనే కిషన్ లు బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి శంకర్ ఒక్కడే తొలిసారి కాగా మిగిలిన వారు సీనియర్లు గతంలో పదవులు చేసిన వారు కావడంతో ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఇప్పటికే ఎన్నికలను సీరియస్ గా తీసుకున్న సీనియర్లు తమ పాత ఫార్ములాను అమలు చేస్తున్నారు. ఇప్పటికే జోరుగా ప్రచారం జరుగుతుండగా దావత్ లకు కొదవ లేదు. అయితే ఈసారి ఎన్నికల్లో పీఆర్ టీయూలో మార్పు అనే చర్చ మొదలైంది. ఉపాధ్యాయ వర్గాల్లో సీనియర్లు తమ పెత్తనం కొనసాగించడానికి పదవుల కోసమే పని చేస్తున్నారన్న అపవాదు ఉంది. పదవులను అంటపెట్టుకుని పైరవీలు చేస్తున్నారని ఎమ్మార్సీలు డీఈవో కార్యాలయం అడ్డాగా పని చేస్తున్నారన్న విమర్శలున్నాయి. ద

ఇటీవల కాలంలో జిల్లాలో ఇద్దరు ఉపాధ్యాయులను శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించిన వ్యవహారం ఉపాధ్యాయ వర్గాన్ని కలిచివేసింది. అందున ఒక ఉపాధ్యాయుడు ఇటీవల పదవి విరమణ చేయాల్సిన సమయంలో శాశ్వతంగా తొలగింపునకు గురి కావడంతో ఉపాధ్యాయుల్లో ప్రధాన సంఘమైన పీఆర్ టీయూ నాయకత్వంపై టీచర్లు గుర్రుగా ఉన్నారు. అంతేగాకుండా పదవులు అనుభవిస్తున్న వారు రాష్ట్ర స్థాయికి వెళ్తున్నామని చెబుతునే ఉపాధ్యాయులకు స్థానికంగా అన్యాయం జరుగుతున్న పట్టించుకోవడం లేదన్న వాదనలున్నాయి. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో పీఆర్ టీయూ ఎవరిని నాయకులుగా ఎన్నుకుంటారోనన్న చర్చ జరుగుతుంది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి భేటీ

నిజామాబాద్ రూరల్, బతుకమ్మ :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డా. ఆర్. భూపతి రెడ్డి బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.భేటీలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి చర్చించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, వాటి అమలు తీరు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు తదితర అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడంతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన భవిష్యత్ అభివృద్ధి పనులపై కూడా ముఖ్యమంత్రితో చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# స్మశాన నిశబ్ధంలో నేపాల్

హైదరబాద్, బతుకమ్మ:ఆకస్మిక వరదలు తగ్గిన తర్వాత నేపాల్, టిబెట్ సరిహద్దుల్లో శ్మశాన వాతావరణం కనిపిస్తుంది. అసాధారణమైన రీతిలో మానవ వినాశనం జరిగింది . ఆస్తి నష్టం వేల కోట్లలో ఉంటుందని అంచనా. రోడ్లన్నీ , బ్రిడ్జీలన్నీ కొట్టుకుపోయాయి . వేల సంఖ్యలో ఇళ్లు వరదల్లో పేక మేడల్లా నీళ్లలో కొట్టుకుపోయాయి. తాజా అంచనాల ప్రకారం 332 మంది చనిపోయారు. 900 మంది వరకు ఆచూకీ తెలియడం లేదు. ఈ సంఖ్య ఇంకా పెరగొచ్చు. చనిపోయిన వాళ్ళ లెక్క తేల్చేందుకు బ్రతికున్న వాళ్ళ లెక్క తేల్చడం ఇప్పుడు అధికారులు కర్తవ్యంగా మారింది. బిడ్డలకు తల్లులు తండ్రులు కనపడడం లేదు. తల్లిదండ్రులకు బిడ్డలు కనపడటం లేదు. ఇలా అసాధారణమైన రీతిలో మాటల్లో చెప్పలేని నష్టం జరిగింది. ఇది మహా విపత్తు అని చెప్తున్నారు. టిబెట్ లో కూడా 550 మంది కనపడటం లేదు . నేపాల్ ప్రభుత్వ లెక్కల ప్రకారం భారతదేశం నుంచి వచ్చిన 158 యాత్రికులు, నేపాల్ కు చెందిన 127 మంది, అమెరికన్ పౌరులు 33 మంది, బ్రిటన్ పౌరులు 67 మంది మరియు వందల సంఖ్యలో సైనిక ,పోలీస్ సిబ్బంది కనిపించడం లేదు. మరోవైపు అమెరికన్ భూగర్భ శాస్త్రవేత్తల సర్వే మరియు అంచనా ప్రకారం మంచు కొండలు విరిగిపడడం కొండల మీద పడిన మంచు కొండలు మట్టి, రాళ్లతో కలిపి వరద ప్రవాహం లాగా తయారు కావడం వల్ల ఈ మహా విపత్తు సంభవించింది. నదులుకు అడ్డంగా పేరుకు పోయిన మట్టి రాళ్లవల్ల మళ్లీ వరదల విపత్తు సంభవించే ప్రమాదం ఉందని అమెరికన్ శాస్త్రవేత్తలు హెచ్చరించారు.

# టీపీసీసీ ప్రెసిడెంట్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్ ప్రభంధక్

నిజామాబాద్ కల్చరల్, బతుకమ్మ :తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు నిజామాబాద్ బ్రహ్మకుమరీస్ ప్రభందకురాలు బి. కె సునీతా బెహేన్ జీ రాఖీని కట్టారు. అనంతరం స్వీట్ తినిపించి ఆమె మాట్లాడారు. ఈ రాఖీ బంధనం చెయ్యడం మూలన భగవంతుడు రక్షణ కల్పిస్తాడాని తెలిపారు. ఉన్నత పదవిలో ఉన్న మీరు ఇంకా చాలా మంది కార్యాలను చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో నుడా చైర్మన్ కేశ వేణు, డీసీసీ ప్రెసిడెంట్ నగేష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ బి. రామకృష్ణ, మాజీ డీసీసీ ప్రెసిడెంట్ మానాల మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.







# బంజారాలకు తీజ్ ప్రత్యేక పండగ

## గిరిజన సంస్కృతి, సంప్రధాయాలకు

## ఆచారాలకు తీజ్ ప్రతిక

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

కమ్మర్ పల్లి, బతుకమ్మ :గిరిజన, బంజారా సమాజానికి తీజ్ పండగ ప్రత్యేమైన ఎంతో ప్రత్యేకమైన పండగ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కె సీ తాండ గ్రామపం చాయతీ, వాసన్ గట్టు తండాలో నిర్వహించిన తీజ్ పండగ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయా తండాల్లోని సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాయిలను దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించి గిరిజనులంతా ఆయురారోగ్యాలతో, సుఖః సంతోషాలతో వర్ధిల్లాలని వేడుకొన్నారు. తాండాల్లోని గిరిజనులను ఆత్మీయంగా పలకరించిన ఆయనఅందరికి తీజ్ శు భాకాంక్షలు తెలిపిన అనంతరం మాట్లాడుతూ గిరిజన సమాజం ఐక్యత, సంప్రదాయాలు, సంస్కృతికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను తరతరాల నుండి కొనసాగిస్తూ భావితరాలకు అందించడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన పెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలి

### కలెక్టర్ భవేష్ మిశ్రా హితవు
### ఓటర్లకు నోటీసులు అందజేస్తున్న విధానం పరిశీలన





నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ జరగని వారికి, పేరు, వయసు వంటి అంశాలలో వ్యత్యాసం కలిగి ఉన్న ఓటర్లకు హియరింగ్ కు రావాలని కోరుతూ బీ.ఎల్.ఓలు ఇంటింటికి తిరుగుతూ నోటీసులు జారీ చేస్తున్న నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిజామా బాద్ నగరంలోని 19వ డివిజన్ పరిధిలో గల కంటేశ్వర్ లో సిబ్బంది ఇంటింటికి తిరిగి నోటీసులు అందిస్తున్న విధానాన్ని నిశితంగా పరిశీలన జరిపారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. బీ.ఎల్.ఓ, సూపర్వైజర్లు అందుబాటులో ఉన్నారా లేదా అన్నది గమనించారు. వారు విధులు నిర్వర్తిస్తున్న తీరును పరిశీలించి, ఇప్పటివరకు ఎంతమందికి నోటీసులు అందించారు, ఇంకా ఎంత మందికి ఇవ్వాల్సి ఉన్నది, పోలింగ్ కేంద్రం పరిధిలో మ్యాపింగ్ జరగని ఓటర్లు ఎంతమంది ఉన్నారు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధృవీకరణ అవసరం ఉన్న ఓటర్ల ఇంటింటి స్వయంగా వెళ్లి నోటీసులు అందించాలని, సూచించిన సమయానికి ఒకవేళ వారు రాలేకపోతే మరోమారు నోటీసు ఇవ్వాలని సూచించారు. నోటీసు అందించే సమయంలోనే ఎవరైనా ఓటర్లు ధృవీకరణ పత్రాలు సమర్పిస్తే వాటిని స్వీకరించవచ్చని అన్నారు. నిర్ణీత గడువులోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బీ.ఎల్.ఓ సూపరింటెండెంట్ మురళి, బీ.ఎల్.ఓ లావణ్య తదితరులు ఉన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలి

### ప్రతి నెల సివిల్ రైట్స్ డేను పక్కాగా నిర్వహించాలి
### సాంఘిక బహిష్కరణ ఘటనలపై కఠినంగా వ్యవహరించాలి
### విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్




నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతి పై నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ డివిజన్ ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జ్ షీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయం తో ముందుకెళ్లాలని సూచించారు. అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సి న పరిహారం, ఇతర సహాయ సహకారాల విషయంలో ఎలాంటి జాప్యం జరుగకుండా చూడాలన్నారు. కేసుల సత్వర పరిష్కారం కోసం రెవెన్యూ, తదితర శాఖల కార్యాలయాల ద్వారా ఎప్పటికప్పుడు అవసరమైన నివేదికలను, లేఖలను అందజేయాలని సూచించారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా చూడాలని సూచించారు.

ప్రతి నెల సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని, దళిత, గిరిజన వర్గాల ప్రజల హక్కులపై వారికి అవగాహన కల్పించడంతో పాటు, వారి సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు జీవనాధారం కోసం ప్రభుత్వం అందజేసిన అసైన్డ్ భూములను ఎవరైనా కబ్జా చేసినట్లైతే తమ దృష్టికి తేవాలని, బాధితులకు భూభారతి చట్టం ద్వారా న్యాయం జరిగేలా కృషి చేస్తామని కలెక్టర్ సూచించారు. కాగా, గ్రామాలలో సాంఘిక బహిష్కరణలు వంటి సంఘటనలు జరిగినప్పుడు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే, జిల్లా రెవెన్యూ అధికారిణి గీత, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి రజిత, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏసీపీలు ప్రకాష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు, విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందాలి



### ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో సునీల్ కుమార్



బతుకమ్మ,ఏర్గట్ల; మండలం బట్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఇట్టి సందర్భం లో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల ద్వార పేదల సొంతింటి కల సాకారమవుతుందని, ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులందరికీ పథకాల ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇట్టి సందర్భంలో లబ్ధిదారులైన సయ్యద్ ఆశ బి,సయ్యద్ భాష, మాట్లాడుతూ, మాకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు జరిగినందుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ళ శివకుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దానం గంగా మోహన్,కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాలెపునరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరిపల్లి లింగారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలే శ్రీనివాస్,నరేందర్ యాదవ్,గోలి కైలాస్,సయ్యద్ రఫీ,భూక్య నందు, కూతురు జెలందర్,బట్టపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మండల నాయకులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ ఉమారాణిని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని కసాబ్ గల్లీ 49వ డివిజన్ లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కూరగాయల ఉమారాణిని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గురువారం పరామర్శించారు. ఇటీవల మేయర్ కూరగాయల ఉమారాణి మాతృమూర్తి పరమపదించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం కసాబ్ గల్లీలోని మేయర్ నివాసానికి వెళ్లిన మహేష్ కుమార్ గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాతృమూర్తి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు.

## జిల్లా ప్రజలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు






నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : సోదర భావానికి ప్రతీక అయిన రక్షా బంధన్ (రాఖీ పండుగ) పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ రాఖీ పండగను సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆనందోత్సాహాలతో జరుపుకోవా లని ఆకాంక్షించారు. తమ సోదరీమణులకు ఏ ఆపద రాకుండా ఎల్లవేళలా అండగా నిలబడతామని సోదరులు భరోసాను అందించడం ఈ పండుగ విశిష్టత అని గుర్తు చేశారు.“రాఖీ” కుటుంబ బంధాలను బలోపేతం చేసే వారధి అని అన్నారు. మహిళలకు భద్రత, గౌరవం ఎంతో ముఖ్యమనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని, కులమతాలకు అతీతంగా మానవత్వాన్ని, ప్రేమానురాగాలను చాటే ఈ పర్వదినం మన సంస్కృతి, ఔన్నత్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. సోదరభావంతో, ప్రేమాను రాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి నాడు రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే ఈ వేడుక భారతీయ సాంప్రదాయాల గొప్పదనాన్ని యావత్ ప్రపంచానికి చాటుతుంద న్నారు. రాఖీ పౌర్ణమి వేడుక ప్రజల మధ్య ఆత్మీయతను మరింతగా పెంపొందించా లని వారు ఆకాంక్షించారు.

## హియరింగ్ నోటీసుల విషయమై ఆందోళన చెందవద్దు

### నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్
### నిర్దేశించిన సమయానికి హాజరై ధృవీకరణ పత్రాలు అందజేయాలి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) లో భాగంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ను అనుసరిస్తూ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో హియరింగ్ నోటీసులు జారీ చేస్తున్నామని నగర పాలక సంస్థ కమిషనర్, అర్బన్ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి (ఈ.ఆర్.ఓ) దిలీప్ కుమార్ తెలిపారు. ఈ నోటీసుల విషయమై ఓటర్లు అనవసర ఆందోళనకు గురి కాకూడదని ఆయన సూచించారు.
2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని వారికి, అదేవిధంగా పేరు, వయస్సు వంటి అంశాలలో వ్యత్యాసం ఉన్న వారికి హియరింగ్ కోసం నోటీసులు జారీ చేస్తున్నామని అన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో బీ.ఎల్.ఓ లు ఇంటింటికి తిరుగుతూ హియరింగ్ అవసరం అయిన వారికి నోటీసులు అందించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. నోటీసులు వచ్చిన వారు అందులో సూచించిన మేరకు నిర్ణీత సమయానికి, నిర్దేశిత వేదిక వద్దకు హాజరై ధృవీకరణ పత్రాలు అందజేయాలని కమిషనర్ కోరారు. ముసాయిదా ఓటరు జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 16 వరకు తెలియజేయవచ్చని సూచించారు. అలాగే, హియరింగ్ నోటీసుల పరిష్కారం ప్రక్రియ కూడా అక్టోబరు 15వరకు కొనసాగుతుందని వివరించారు. హియరింగ్ నోటీసుల విషయమై ఓటర్లు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, నోటీసులో సూచించబడిన సమయానికి హాజరై తగు ఆధారాలను నిర్ధారించే ధృవీకరణ పత్రాలు సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హత కలిగిన వారి పేర్లను ఓటరు జాబితాలో కొనసాగించడం జరుగుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ స్పష్టం చేశారు.

## పోలీస్ కమిషనర్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : రాఖీ పండుగను పురస్కరించుకుని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయానికి చెందిన సిస్టర్స్ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యని మర్యాద పూర్వకంగా కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సిస్టర్స్ పోలీస్ కమిషనర్ రాఖీ కట్టి రక్షాబంధన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో శాంతి, భద్రత, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించడంలో పోలీస్ శాఖ చేస్తున్న సేవలను వారు అభినందించారు. రాఖీ పండుగ సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీక సీపీ పేర్కొన్నారు. ప్రజలు సోదరభావంతో, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారిలు వనజ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

### పోలీసు కమిషనర్ సాయిచైతన్య



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : ఈ నెల 30వ తేదిన జరిగే నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ మెడికల్ సైన్స్ (ఎన్‌బీఈఎంఎస్) నీట్ పీజీ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ 2026 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎగ్జామ్నేషన్స్ సెంటర్స్ పరిసర ప్రాంతాలలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ (పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి) అమలులో ఉంటుందన్నారు. నగరంలోని అర్సపల్లిలోని మున్నూరు కాపు సంఘం వద్ద గల ఎ.వి ఎంటర్ప్రైజెస్, మల్లారంలోని షిఫ్ట్ టెక్నాలజీస్ ఆయేషా కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ జరిగే పరీక్ష కేంద్రాలలో పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉంటుందన్నారు. ఎగ్జమినేషన్ సెంటర్ లలో పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు , పరీక్షలు జరిగే రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్షా కేంద్రముల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్?(పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి) అమలులో ఉంటుందని వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడం నిషేధమన్నారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు అన్ని పరీక్ష కేంద్రాల ప్రాంతాల్లో సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు సీపీ తెలిపారు. పరీక్ష?కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ పోలీసు కమిషనర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

## విద్యార్థులకు వ్యాధి నిరోధక టీకాలు




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిపిఎస్ కోటగల్లి శంకర్ భవన్ పాఠశాలలో 10 సంవత్సరాలు ఐదు సంవత్సరాలు వయసు కలిగిన విద్యార్థిని విద్యార్థులకు వ్యాధి నిరోధక టీకాలు అందజేశారు. గురువారం పాఠశాలలో పది సంవత్సరాలు వయసు కలిగిన 12 మందికి, ఐదు సంవత్సరాలు వయసు కలిగిన ఐదుగురికి ఇంజక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాలు వయసు ఉన్న విద్యార్థులకు డిపిటి బూస్టర్, 10 సంవత్సరాలు వయసు ఉన్న విద్యార్థులకు పిడి ఇంజక్షన్ ఇవ్వడం జరిగిందని హెడ్మాస్టర్ రామచందర్ గైక్వాడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ సావిత్రి. ఆశ వర్కర్లు సుమలత, సుజాత, సవిత పాల్గొన్నారు.

# తెయూ భూముల్లో వ్యవసాయ కళాశాల భవన నిర్మాణ పనులను ఆపివేయాలి




డిచ్ పల్లి , బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాకు మంజూరైన వ్యవసాయ కళాశాల భవన నిర్మాణానికి తెలంగాణ యూనివర్సిటీ ప్రాంగణంలో భూమి పూజ చేయడాన్ని నిరసిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్ యూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ, సెమినార్ హాల్ లో విలేకరుల నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ?జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. అనిల్ కుమార్, యూనివర్సిటీ నాయకులు జి.నితిన్ లు మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ భూముల్లో వ్యవసాయ కళాశాల భవన నిర్మాణానికి వ్యవసాయ వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ భూమిపూజ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. యూనివర్సిటీలో వ్యవసాయ కళాశాల భవన నిర్మాణ పనులను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీని అప్పటి కాంగ్రెస్ నాయకత్వంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాకు కేటాయించి జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు, ప్రజలకు ఎంతో దోహదపడ్డారన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి తాజాగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా నిజామాబాద్ జిల్లాకు వ్యవసాయ కళాశాలను మంజూరు చేయడంతో చాలా సంతోషకరమన్నారు. అయితే ఈ వ్యవసాయ కళాశాలకు తెలంగాణ యూనివర్సిటీకి చెందిన 100 కు పైగా ఎకరాల భూమిని కేటాయించి, బదలాయింపులు చేయడం అన్యాయమన్నారు. ఆదర్శ వ్యవసాయ పద్ధతులలో నిజామాబాద్ జిల్లాకు దేశంలోనే ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉన్నదనీ, సంప్రదాయ పంటలే కాకుండా వాణిజ్య పంటలు ఆధునిక పద్ధతుల్లో పండిస్తూ జిల్లా రైతులు ఆదర్శంగా నిలుస్తున్నాం న్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన వ్యవసాయ కళాశాలతో మరిన్ని పరిశోధనలు, సౌకర్యాలు జిల్లా రైతాంగానికే కాకుండా చుట్టుపక్కల జిల్లాల రైతాంగానికి ఉపయోగపడతాయన్నారు. కానీ ఈ కళాశాలను తెలంగాణ యూనివర్సిటీలో నెలకొల్పడం అంటే రెండింటి వెనుకబాటుకు ప్రభుత్వమే కుట్రలు చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి ఇప్పటికీ ఇంకా సమర్థవంతమైన భవన సదుపాయాలు, ఇతర సౌకర్యాలు కల్పించబడలేదన్నారు. యూనివర్సిటీ అనుబంధంగా మరిన్ని కొత్త కోర్సులు రావలసిన అవసరం ఉన్నదన్నారు. అందుకు ఇంకా భవనాలు నిర్మాణం కావలసి ఉంటుందన్నారు. ఇప్పటికే ఇక్కడ నీటి సదుపాయం కూడా అంతంత మాత్రంగానే ఉందనీ??యూనివర్సిటీ అభివృద్ధికి మరిన్ని నిధులు, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నదన్నారు. అందుకు ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వాలన్నారు. వ్యవసాయ కళాశాల తెలంగాణ యూనివర్సిటీ అనుబంధ కాలేజీ కాదనీ, వ్యవసాయ కళాశాల పరిధి పెరిగే అవకాశం ఉన్నదన్నారు. భవిష్యత్తులో ప్రయోగాత్మక పంటలు పండించడం, పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. అందుకు సమర్థంగా నీటి సదుపాయం, భూమి సదుపాయం, ఇతర వనరుల సదుపాయం అవసరమన్నారు. ఇవేవీ తెలంగాణ యూనివర్సిటీలో సమృద్ధిగా లేవన్నారు. రెండు విభిన్నమైన యూనివర్సిటీలను ఒకే ప్రాంగణంలో నిర్వహించడం రెండింటి అభివృద్ధికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందన్నారు. తెలంగాణ యూనివర్సిటీ భూములను వ్యవసాయ కళాశాలకు బదలాయింపు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, వ్యవసాయ కళాశాలకు యూనివర్సిటీ భూములు కాకుండా ప్రత్యేకంగా ప్రభుత్వ భూమిని కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. యూనివర్సిటీలో వ్యవసాయ కళాశాల భవన నిర్మాణ పనులను విరమించుకోవాల న్నారు. ప్రభుత్వం ఈ విషయమై మొండిపట్టుకు పోతే విద్యార్థులను, ప్రజలను, రైతులను ఐక్యం చేసి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు జి.వైష్ణవి, జిల్లా సహాయ కార్యదర్శి అలోట్ సృజన్, జిల్లా నాయకులు దీపిక, శ్రావ్య, హేమాంజలి, మనితేజ,శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 30న జరిగే బీడీ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఈ నెల 30న సిద్దిపేట జిల్లా కేంద్రంలో బీడీ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని జరిగే మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ రంగంలో పనిచేస్తున్న మహిళలకు భద్రత లేకుండా పోయిందని, అలాగే వర్ధి బీడీ పేరుతో టేకేదారులు శ్రమ దోపిడి చేస్తున్నారని అన్నారు. కష్టపడి పని చేస్తున్నప్పటికీ రోజువారి కూలి ఇవ్వకుండా మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు లేకుండా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు జీవన భృతిని ఇస్తానని అధికారంలో వచ్చాక దానిని అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు. వెంటనే బీడీ కార్మికులకు జీవన భృతిని షరతులు లేకుండా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పొందడానికి ఆపై చేసుకోవాలని ప్రభుత్వం చెప్పినా బిడి కార్మికుల అప్లికేషన్ లను చేసుకోవడం కొరకు వెబ్ సైట్ లో ఆప్షన్ లేకపోవడంతో తీసుకోవడం లేదని అందువల్ల ఆప్షన్ ను కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే బీడీ కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వాటాను కేటాయించాలని డిమాండ్ చేశారు. రోజువారి కూలీరేట్లను వెయ్యి బీడీలకు 500?రూపాయలు ఇవ్వాలని నెల మొత్తం పనిని కల్పించాలని అన్నారు. అదేవిధంగా వర్ధికార్ఖాన్లను తొలగించాలని వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీడీ జిల్లా అధ్యక్షులు గంగా మోహన్, గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు, బీడీ నాయకులు నాన్నేసాబ్, నాయక్ వాడి శ్రీనివాస్, నవీన్, జంగం గంగాధర్, మొదలగు వారు పాల్గొన్నారు.

# తెయూలో ఖేలో ఇండియా డైలాగ్



డిచ్ పల్లి, బతుకమ్మ : జాతీయ క్రీడా దినోత్సవం 2026 సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో గురువారం ఖేలో ఇండియా డైలాగ్ –?ఖేల్ కి బాత్ పీఎం?మోదీ కే సాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడం, ఆరోగ్యం, ఫిట్‌నెస్ ప్రాముఖ్యతను తెలియజేయడం, క్రీడా మౌలిక వసతులపై అవగాహన కల్పించడం, అలాగే దేశ నిర్మాణంలో యువత పాత్రను ప్రోత్సహించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్?వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన అధికారి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్చరీ కోచ్ మురళి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని తెలంగాణ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అపర్ణ సమన్వయం చేశారు. ఎన్ఎస్–ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. ఎన్. స్వామి, డా. అతిక్, డా. హలీమ్ ఖాన్, డా. బ్రహ్మరాంబిక, నరసయ్య కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్ష ప్రసార పరస్పర సంభాషణను విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వీక్షించారు. క్రీడలు, యువత భాగస్వామ్యం, భారతదేశ క్రీడా ప్రస్థానంపై ప్రధానమంత్రి చేసిన ప్రసంగం విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అతిథులు ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమిష్టి భావన, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యకరమైన జీవన విధానం పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో చురుకుగా పాల్గొని, ఫిట్‌నెస్‌ను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.

# ఆర్మూర్ లో బీజేవైఎం ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



ఆర్మూర్, బతుకమ్మ : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్మూర్ పట్టణ కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్ మాట్లాడుతూ బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు?రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు చెందిన వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థుల చదువుకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.14 వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ఫీజుల బకాయిలు ,బీజేపీ లడాయి అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందని తెలిపారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రెండు రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారని అన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా నిరాహార దీక్షను, విద్యార్థుల ఆందోళనలను ఏమాత్రం పట్టించుకోకుండా మొండి వైఖరి అవలంబించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలోని అనేక మంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, స్కాలర్‌షిప్‌లు అందకపోవడంతో వారి చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని వంశీ గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకు బీజేవైఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మందుల బాలు, జిల్లా సెక్రటరీ పుల్కం వేణు బీజేవైఎం ఆర్మూర్ మండల అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, బీజేవైఎం నాయకులు కలిగోట్ ప్రశాంత్, భారత్, నిఖిల్, విక్రమ్, వంశీ, శ్రీకాంత్ తదితరులున్నారు.

# జిల్లా పరిషత్ ముందు పంచాయతీ రాజ్ ఉద్యోగుల మహా దర్నా

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ: రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు పంచాయతీరాజ్ ఉద్యోగులు గురువారం నిజామాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిపిన మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు డిమాండ్ల సాధనకై జిల్లా అధ్యక్షులు గడ్డం భాస్కర్ అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ... ఉద్యోగుల ప్రధాన డిమాండ్ ఐనా రెండవ పిఆర్సి వెంటనే ప్రకటించాలి అని కోరారు. పెండింగ్ లో ఉన్న ఆరు డి. ఏ లు ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ప్రధాన మైన సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి అని పిలుపు నిచ్చారు. పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేసి, సూపర్ న్యూమరరి పోస్టులను రెగ్యులర్ చేయాలి అని ప్రభుత్వం ను కోరారు. పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో జరిగిన మహా దర్నాకు జిల్లా పరిషత్ మినిస్టీరియల్ ఉద్యోగులు, నాలుగవ తరగతి సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఉద్యోగులు, అర్ డబ్ల్యూఎస్ ఉద్యోగులు , ఎంపీడీవోల సంఘం అధ్యక్షులు సంతోష్ కుమార్ ,కార్యదర్శి బి శ్రీనివాసరావు ఇతర ఎంపీడీవోలు హాజరై మద్దతు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం ప్రదీప్ కుమార్, శ్రీనివాసన్ ,పద్మ, సిద్దు పటేల్, లక్ష్మి , విట్టల్ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగన్న ,మనోహర్ రెడ్డి సునీత దేవి పర్యవేక్షకులు పాల్గొన్నారు






## ఏర్గట్ల జిల్లా పరిషత్ పాఠశాలకు

# 3 లక్షల రూపాయల విలువైన పుస్తకాలు అందజేత

ఏర్గట్ల, బతుకమ్మ : పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఏర్గట్ల ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి సుమారు 3 లక్షల రూపాయల విలువైన పుస్తకాలను స్వర్గస్తులైన ఎలిగేటి రాజారాం జ్ఞాపకార్థం వారి కుమారులైన ఎలిగేటి అశోక్ దంపతులు పాఠశాల గ్రంథాలయానికి అందజేశారు.

ఏర్గట్ల గ్రామస్తులైన వీరు బొంబాయిలో స్థిరపడి తాను చిన్నప్పుడు చదువుకున్న పాఠశాల కోసం ఏదైనా చేయాలని సంకల్పంతో ఈ పుస్తకాలను అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పుస్తకాల దాత ఎలిగేటి అశోక్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలి అనే సత్సంకల్పంతో ఈ పుస్తకాలను ఇవ్వడం జరిగిందని,ఈ పుస్తకాలను తప్పకుండా విద్యార్థులు చదివి మంచి జ్ఞానాన్ని సంపాదించుకోవాలని కోరారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మునిరుద్దీన్ మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన ఊరుకు చేసే సేవ చాలా గొప్పదని అందులో పాఠశాలకు చేసే సేవ ఎప్పటికీ గుర్తుంటుందని,3 లక్షల రూపాయల విలువైన పుస్తకాలను అందించినందుకు పుస్తకాల దాత ఎలిగేటి అశోక్ కు ఏర్గట్ల పాఠశాల విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి సెలవు పై తన ఇంటికి వెళ్లిన ఇట్టి విషయాన్ని ఫోన్ ద్వారా తెలుసుకుని పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకోవడం, గ్రంథాలయానికి ఇంత పెద్ద మొత్తంలో విలువైన పుస్తకాలు అందించడం చాలా గొప్ప విషయమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పాఠశాల గ్రంథాలయానికి తోడ్పాటు అందించిన ఎలిగేటి అశోక్ గీత దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వారి మిత్ర బృందం తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్ శర్మ,ప్రసాద్,రాజ నరసయ్య,విజయ్,గంగా మోహన్,ట్వింకిల్,సమత, జ్యోతి,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత భూములంటు"సెక్షన్ 22(ఎ )తో రేవంత్ సర్కార్ రాక్షస క్రీడ



నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : ప్రజల మంచికోరి చేసిన చట్టంతో ప్రజలతో రాక్షస క్రీడ ఆడుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని నిజామాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి లీగల్ సెల్ కన్వీనర్ దాదన్నగారి మధుసుధన్ రావు అన్నారు. భూముల కొనుగోలు,అమ్మకం, బదలాయింపు కోసం ప్రజాహితం కోరి తెచ్చిన చట్టాన్ని ఉపయోగించుకుని కాంగ్రెస్ సర్కార్ ప్రజల కొనుగోలు శక్తికి "కొరివి "పెడుతు వారి ఆర్థిక ప్రగతిని అడ్డుకుంటోందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది వ్యవసాయ, వ్యవసాయేతర భూముల అమ్మకపు లావాదేవీలు ఆపడమంటే ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాచి వేయడమేనని అన్నారు. రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22 (ఎ )ఏ భూమినైనా నిషేధిత జాబితాలో చేర్చే అధికారాన్ని ప్రభుత్వానికి ఇచ్చిందని కాని ఆ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ స్వలాభమే కాంగ్రెస్ విధానంగా మారిందని ఆయన ఆరోపించారు. భూ క్రయ విక్రయాలతోని ప్రభుత్వానికి లాభం రావలసిన చోట ప్రభుత్వ ఖాజానకు ఖన్నం వేస్తూ కాంగ్రెస్ ఖాజానా నిండితే చాలానే తీరుగా రేవంత్ ప్రభుత్వ నడవడిక ఉన్నదని మధుసుధన్ రావు దెప్పి పొడిచారు.ప్రజల ఆర్థిక స్థితిగతులతో ఆటాలాడుకునే కాంగ్రెస్ నైజంకు ఎవరు అధికారం ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.ప్రజల ఆర్థిక ప్రగతికి అనువుగా ఉండి తద్వారా రాష్ట్ర పురోభివృద్ధికి బాటలు వేసే భూముల అమ్మకం కొనుగోలను ఎలాంటి ఆంక్షలు లేకుండా నిషేధిత భూముల కోసమంటు ప్రయోగించిన సెక్షన్ 22(ఎ ) వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పబ్లిక్ ప్రాపర్టీ డామేజ్ క్రిమినల్ కేసుల న్యాయ విచారణ ఆయా జిల్లాల సెషన్స్ కోర్టులకే...!


-33 జిల్లాల ప్రిన్స్ పల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులు, అదనపు జిల్లా సెషన్స్ కోర్టులను "స్పెషల్ కోర్టులుగా ప్రకటిస్తూ " తెలంగాణ ప్రభుత్వ రాజపత్రం " జారీ

-నోటిఫికేషన్ జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డి

-కామారెడ్డి అదనపు జిల్లాకోర్టు కు బదిలీ కానున్న పిడిపిపి కేసులు

-33 జిల్లాల న్యాయ పరిధిలో ఉన్న పిడిపిపి కేసులు అక్కడనే న్యాయ విచారణ చేయడానికి వీలుగా హైకోర్టు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తుంది

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ: తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో ఉన్న ప్రిన్స్ పల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులు, అదనపు జిల్లా సెషన్స్ కోర్టులను పబ్లిక్ ప్రాపర్టీ డామేజ్ కేసులను విచారణ చేయడానికి వీలుగా స్పెషల్ కోర్టులుగా ప్రకటిస్తూ తెలంగాణ రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి బి. పాపిరెడ్డి నోటిఫికేషన్ జారీ చేశారు.ప్రభుత్వ ఆస్తులను నష్ట పరచిన, ధ్వంసం చేసిన కేసులు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులు విచారించేడివి.కోషి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో భారత సుప్రీంకోర్టు పబ్లిక్ ప్రాపర్టీని నష్టం చేసిన కేసులు విచారించే న్యాయ ఆధికార పరిధిని జిల్లా సెషన్స్ కోర్టులకు దాఖలు పరచింది.2024 సంవత్సరంలో జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులలో న్యాయ విచారణ అన్ని పబ్లిక్ ప్రాపర్టీ డామేజ్ కేసులు అదనపు జిల్లా సెషన్స్ కోర్టులకు బదిలీ అయినవి.ప్రిన్స్ పల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులు, అదనపు జిల్లా సెషన్స్ కోర్టులు సదరు కేసులను విచారించడానికి వీలుగా నోటిఫికేషన్ జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు తెలంగాణ హైకోర్టు వెలువరిస్తుందని న్యాయశాఖ కార్యదర్శి పేర్కొన్నారు. చట్ట ప్రకారం అన్ని పిడిపిపి కేసులు ఆయా జిల్లాల సెషన్స్ కోర్టులకు బదిలీ అవుతాయి. అందుకు వీలుగా హైకోర్టు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తుంది.నిర్మల్ జిల్లాలో ఒకేఒక్క జిల్లా సెషన్స్ ఉన్నది.ఆ జిల్లాలోని పిడిపిపి కేసులు అన్ని నిర్మల్ జిల్లా సెషన్స్ కోర్టులో న్యాయ విచారణ జరుగుతాయి. కామారెడ్డి జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా సెషన్స్ కోర్టుతో పాటు మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు ఉండటంతో అక్కడికే పిడిపిపి కేసులు న్యాయ విచారణ జరుపుతారు.ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో న్యాయ విచారణలో ఉన్న కేసులు కామారెడ్డి కోర్టుకు బదిలీ అవుతాయి.



25 AUG 2026

GOVERNMENT OF TELANGANA
ABSTRACT

COURTS - Special Courts - Designation of certain Principal District and Sessions Judges/ Additional District and Sessions Judges as special courts in all the 33 Judicial Districts in the State of Telangana for trial of cases filed under provisions of Damage to the Public Property Act, 1984 - Notification - Orders - Issued.

LAW ( HOME-COURTS.A2) DEPARTMENT

G.O.Ms.No.52 Dated:21.08.2026

Read the following:-

1. G.O.Ms.No.27, Law (LA, LA & J-Home-Courts.A2) Department, date: 04.04.2024.
2. From the Registrar (Vigilance), High Court for the State of Telangana, Hyderabad, Lr.Roc.No.1486/E1/2018, date:25.06.2026.

ORDER:

In the circumstances as stated by the Registrar (Vigilance), High Court for the State of Telangana, Hyderabad, in the letter 2nd read above, Government after careful examination of the matter, hereby decided to issue notification to designate certain courts of Principal District and Sessions Judge / Additional District and Sessions Judges as special courts in all the 33 Judicial Districts in the State of Telangana for trial of cases filed under Prevention of Damage to the Public Property Act, 1984 (Central Act No.3 of 1984) in compliance with the orders of the Hon'ble Supreme Court of India dated 28.11.2017 in W.P. (Civil) No.55 of 2013 filed by Sri Koshy Jacob Vs. Union of India duly suppressing the earlier notification issued in the G.O. first read above.


2. Accordingly, the following Notification shall be published in an Extraordinary issue of the Telangana Gazette Dated:21.08.2026:-

NOTIFICATION

In exercise of the powers conferred under clause (n) of section 2 read with section 7 and sub-section (1) of section 8 and sub-section (1) and (3) of section 9 of the Bharatiya Nagarik Suraksha Sanhita, 2023 (Central Act No. 46 of 2023) and after consultation with the Hon'ble High Court for the State of Telangana and in supersession of the G.O.Ms.No.27, Law (LA, LA&J-Home-Courts.A2) Department, dt.04.04.2024 and the Telangana Gazette Part-I Extraordinary No.178-A, dt.04.04.2024, the Government of Telangana hereby designate the following Courts mentioned in Column (2) of the Table below, as "Courts for trial of cases filed under Prevention of Damage to the Public Property Act, 1984" (Central Act No. 3 of 1984) over the Districts mentioned in Column (3), and the said Courts are empowered to receive, try and dispose of the cases filed under the Prevention of Damage to the Public Property Act, 1984 in addition to the offences punishable under the Bharatiya Nyaya Sanhita, 2023.

| Sl. No. | Designation of the Court and Station | Confining the jurisdiction over the Judicial Districts of |
|---|---|---|
| (1) | (2) | (3) |
| 1 | I Additional District and Sessions Judge, Adilabad. | Adilabad |
| 2 | Principal District and Sessions Judge, Nirmal. | Nirmal |
| 3 | Principal District and Sessions Judge, Asifabad. | Kumurambheem Asifabad |
| 4 | Court of Special Sessions Judge for fast tracking the cases relating to atrocities against Women- cum-I Additional District and Sessions Judge, Mancherial. | Mancherial |


[P.T.O]



:: 2 ::

| | | |
|---|---|---|
| 5 | I Additional District and Sessions Judge, Nizamabad. | Nizamabad |
| 6 | I Additional District and Sessions Judge, Kamareddy. | Kamareddy |
| 7 | Court of Additional Sessions Judge for trial of Jubilee Hills Car Bomb Blast Case-cum-Additional Family Court-cum-XXIII Additional Chief Judge- cum-IX Additional Sessions Judge, Hyderabad. | Hyderabad |
| 8 | I Additional District and Sessions Judge, Karimnagar. | Karimnagar |
| 9 | Court of Special Sessions Judge for fast tracking the cases relating to atrocities against Women- cum-I Additional District and Sessions Judge, Sircilla. | Rajanna-Sircilla |
| 10 | Principal District and Sessions Judge, Peddapalli. | Peddapalli |
| 11 | I Additional District and Sessions Judge, Jagtial. | Jagtial |
| 12 | II Additional District and Sessions Judge, Khammam. | Khammam |
| 13 | I Additional District and Sessions Judge, Kothagudem. | Bhadradri Kothagudem |
| 14 | I Additional District and Sessions Judge, Mahabubnagar. | Mahabubnagar |
| 15 | I Additional District and Sessions Judge, Gadwal. | Jogulamba-Gadwal |
| 16 | Principal District and Sessions Judge, Nagarkurnool. | Nagarkurnool |
| 17 | Principal District and Sessions Judge, Narayanpet. | Narayanpet |
| 18 | Principal District and Sessions Judge, Wanaparthy. | Wanaparthy |
| 19 | IV Additional District and Sessions Judge, Medchal-Malkajgiri at Kushaiguda. | Medchal-Malkajgiri |
| 20 | I Additional District and Sessions Judge, Nalgonda. | Nalgonda |
| 21 | I Additional District and Sessions Judge, Suryapet. | Suryapet |
| 22 | I Additional District and Sessions Judge, Bhongir. | Yadadri-Bhongir |
| 23 | III Additional District and Sessions Judge, Rangareddy at L.B.Nagar. | Ranga Reddy |
| 24 | I Additional District and Sessions Judge, Sangareddy. | Sangareddy |
| 25 | Court of Special Sessions Judge for fast tracking the cases relating to atrocities against Women-cum-I Additional District and Sessions Judge, Medak. | Medak |
| 26 | I Additional District and Sessions Judge, Siddipet. | Siddipet |
| 27 | I Additional District and Sessions Judge-cum-Special Sessions Judge for Fast tracking the cases relating to Atrocities against Women, Vikarabad. | Vikarabad |
| 28 | Court of Special Sessions Judge for fast tracking the cases relating to atrocities against Women-cum-I Additional District and Sessions Judge, Warangal. | Warangal |
| 29 | Land Reforms Appellate Tribunal-cum-I Additional District and Sessions Judge, Hanumakonda. | Hanumakonda |
| 30 | Principal District and Sessions Judge, Jangaon. | Jangaon |
| 31 | Principal District and Sessions Judge, Mulugu. | Mulugu |
| 32 | Principal District and Sessions Judge, Bhupalpally. | Jayashankar-Bhupalpally |
| 33 | Principal District and Sessions Judge, Mahabubabad. | Mahabubabad |

[ Contd..pg - 3 ]



:: 3 ::

3. The Registrar (Vigilance), High Court for the State of Telangana, Hyderabad, shall take further necessary action in the matter accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

B. PAPI REDDY
SECRETARY TO GOVERNMENT
LEGAL AFFAIRS, LEGISLATIVE AFFAIRS & JUSTICE

To
The Commissioner of Printing, Stationery and Stores Purchase, Hyderabad (with a request to publish the above said notifications and send 10 copies directly to the Hon'ble High Court, under intimation to Government.)
The Registrar General, High Court for the State of Telangana at Hyderabad.
All the concerned through the Registrar General, High Court for the State of Telangana at Hyderabad.
The Director General of Police, TS, Hyderabad.
The Director of Prosecutions, Hyderabad.
All the Collectors and District Magistrate.
Copy to:-
The P.S. to the Chief Secretary.
The P.S.to the Principal Secretary to Hon'ble Chief Minister.
The P.S. to Secretary, Law Department.
The P.S. to Principal Secretary, Home Department.
The Law (H) Department.
SC/SF.

//FORWARDED::BY::ORDER//

SECTION OFFICER

## సబ్ స్టేషన్ పనులను పరిశీలించిన చీఫ్ ఇంజనీర్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:నిజామాబాద్ నగరంలోని పూలాంగ్ లో ఇందూర్ రైతు బజార్ వద్ద నిర్మాణంలో ఉన్న నూతన 33/11 కేవీ పనులను చీఫ్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ (వరంగల్ ) సురేందర్ పరిశీలించారు. గురువారం చీఫ్ ఇంజనీర్( ప్రాజెక్ట్స్) 33 కెవి లెవెన్, కె.వి ప్యానల్స్ ,ఎర్తింగ్ పనుల ను పరిశీలించారు. 33 కెవి , లెవెన్ కె.వి ఫీడర్ పనులు పూర్తి చేయాలని అక్టోబర్ మాసంలో ప్రారంభం చేయాలని ఆదేశించారు. ఆర్య నగర్ సోలార్ ప్లాంట్ స్థల పరిశీలన చేసి 33 కెవి లైన్లు పనుల పురోగతిని సమీక్షించారు. త్వరగా సోలార్ పనులు ప్రారంభించాలని విపిఐఎల్ ప్రతినిధులకు సూచన చేశారు. 33/11 కేవీ వినాయక నగర్ డి ఫోర్ సెక్షన్ విద్యుత్ ఉపకేంద్రాన్ని పరిశీలించారు. వారి వెంట ఈ ఈ సివిల్ కే స్వామి ఎడి ప్రాజెక్ట్స్ (వరంగల్) నరసింహ ఏ డి ఈ కన్స్ట్రక్షన్ తోట రాజశేఖర్, ఏడీఈ టౌన్ 3 వినోద్, గంగా శేఖర్ ఏ ఈ సివిల్, కార్తీక్ స్థానిక సిబ్బంది ఉన్నారు.



## పీసీసీ చీఫ్ ను కలిసిన సర్ ఫేస్ -2 ఇంచార్జ్ జంగా రాఘవ రెడ్డి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: నిజామాబాద్ నగరం లో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను నిజామాబాద్ అర్బన్ సర్ ఫేస్ –2 ఇంచార్జ్ జంగా రాఘవ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు సర్ ఫేస్ –2 కార్యక్రమ విధివిధానాలపై చర్చించారు. వీరితో పాటు డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, మాజీ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నూడ ఛైర్మన్ కేశ వేణు, పిసిసి క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామకృష్ణ, మాజీ పిసిసి కార్యదర్శి మజీద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## అలిశెట్టి గంగాధర్ కు నివాళులు అర్పించిన హైకోర్టు న్యాయమూర్తులు

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలిశెట్టి లక్ష్మి నారాయణ తండ్రి గంగాధర్ పార్థీవ శరీరానికి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కే. లక్ష్మణ్, జస్టిస్ తుకరాంజీ, జస్టిస్ పుల్ల కార్తీక్, జస్టిస్ వాకటి రామకృష్ణ రెడ్డి, జస్టిస్ గౌస్ మీర మహినొద్దీన్ లు ఘన నివాళులు అర్పించారు. బుధవారం అలిశెట్టి గంగాధర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. ఆయన మృతి విషయం తెలుసుకున్న న్యాయమూర్తులు హైదరాబాద్ నుండి బయలుదేరి గురువారం ఉదయం నిజామాబాద్ నగరంలోని చంద్రశేఖర్ కాలోని లోని గంగాధర్ నివాసానికి చేరుకుని ఆయన పార్థీవ శరీరానికి పుష్పాంజలి ఘటించి నివాళులు తెలియజేశారు. జస్టిస్ లక్ష్మీ నారాయణ ఓదార్చారు. గంగాధర్ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. నిజామాబాద్ అదనపు జిల్లాజడ్జి హరీష, జూనియర్ సివిల్ జడ్జి వద్ది హరి కుమార్,నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంఠ రావు, సీనియర్ న్యాయవాదులు కుమార్ దాస్, టక్కర్ హన్మంత్ రెడ్డి, బండారి కృష్ణనంద్,మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, పడిగెల వెంకటేశ్వర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరసింహ రెడ్డి, ఆర్మూర్ బార్ అసోసియేషన్ సభ్యులు లోక భూపతి రెడ్డి, కిష్టయ్య, మురళి, రాజేశ్వర్ తదితరులు పూల మాలలు వేసి ఆయా బార్ ల తరపున నివాళి అర్పించారు. దుబ్బ ప్రాంతంలోని వైకుంఠ దామంలో తన తండ్రి గంగాధర్ పార్థీవ శరీరానికి జస్టిస్ లక్ష్మీ నారాయణ అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

# తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి











కమ్మర్ పల్లీ, బతుకమ్మలి కమ్మర్‌పల్లి మండలం కేసీ తండా గ్రామపంచాయతీ, వాసన్‌గట్టు తండాలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆయా తండాలలో జగదాంబ మాయి, సేవాలాల్ మహారాజ్‌లను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గిరిజన సోదర సోదరీమణులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని వారిని ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. తీజ్ పండుగ గిరిజన బంజారా సమాజానికి ఎంతో ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. గిరిజన సమాజం ఐక్యత, సంప్రదాయాలు, సంస్కృతికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను తరతరాలకు కొనసాగిస్తూ భావితరాలకు అందించడం అభినందనీయమన్నారు. బంజారా సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అకాంక్షించారు. ఈ సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో స్థానిక గిరిజన పెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.







# దూస్ గాం ప్రభుత్వ పాఠశాల కు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బెంచీల పంపిణీ

డిచ్ పల్లి, బతుకమ్మ:విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే సంకల్పంతో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో బుధవారం డిచ్ పల్లి మండలం, దూస్ గాం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ( ఎంపిపిఎస్) లో పాఠశాల బెంచీల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు కొత్త బెంచీలను అందజేశారు. ఇప్పటివరకు కింద కూర్చుని ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు బెంచీలు రావడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. బెంచీలపై కూర్చుని మరింత ఉత్సాహంగా చదువుకుంటామని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమావతి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డిచ్ పల్లి మండల విద్యాధికారి నరేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం హర్షణీయమన్నారు. ముఖ్యంగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ గత కొన్నేళ్లుగా విద్యారంగంలో చేస్తున్న సేవలు అభినందనీయమని, పేద విద్యార్థులకు బెంచీలు, పుస్తకాలు, మంచినీటి సౌకర్యం వంటివి కల్పిస్తూ వారి చదువుకు చేయూతనిస్తున్నందుకు రోటరీ క్లబ్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిసిఇబి సెక్రెటరీ ,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సీతయ్య గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఉందని వారికి సరైన ప్రోత్సాహం దొరికితే అద్భుతాలు సృష్టిస్తారని సహాయ సహకరాలు అందించిన రోటరీ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు .ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీకాంత్ ఝువార్ మాట్లాడుతూ, రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ సమాజ సేవకే పెద్దపీట వేస్తుందని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా చిన్నారులకు ఈ చిన్న కానుక అందించడం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా డీసీఈబీ సెక్రటరీ ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సీతయ్య, రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ రోటేరి యన్ బెజ్జం అశోక్, దూస్గావ్ గ్రామ సర్పంచ్ సువర్ణ ,విడీసీ ఛైర్మన్ సాయిలు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా రోటరీ క్లబ్ ఐపీపీ శ్యామ్ అగర్వాల్, ఎన్ ఆర్ ఎస్ టీ కోశాధికారి బస ప్రకాష్ , రోటరీ క్లబ్ కార్యదర్శి అంకిత్ అగర్వాల్, కేర్ కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ ,రోటరీ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మురళీ , సౌజన్య, పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ చీఫ్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు నగరంలోని నాందేవ్ వాడ లోని బ్రహ్మకుమారీస్ ప్రభందకులు బి.కె.సునీత బెహెన్జీ రాఖీ కట్టి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాఖీ భగవంతుని రక్షణ ఇస్తుందని, ఇంకా చాలా మంది కార్యాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర అధ్యక్షులు రామకృష్ణ, నుడా ఛైర్మన్ కేశ వేణు, మాజీ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి తదితరులున్నారు.

### ఫ్యూచర్ లైన్ పాఠశాలలో
## రాఖీ పండగ వారోత్సవాలు



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని ఆర్యనగర్‌లో గల ఫ్యూచర్ లైన్ పాఠశాలలో రాఖీ పండగ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ విద్యార్థులకు అన్నాచెల్లెళ్ల అను బంధం, అక్కాతమ్ముళ్ల ఆత్మీయ త గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు స్వయంగా రాఖీలను తయారు చేశారు. తమ చేతులతో తయారు చేసిన రాఖీలను పరస్పరం కట్టుకుని రాఖీ పండగ విశిష్టతను చాటా రు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయత, పరస్పర గౌరవ భావాలను పెంపొందించేలా సాగింది. పాఠశాల సిబ్బంది, ఇంచార్జ్ మేడం లావణ్య, గౌతమి, శిరీష, మాధవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

కమ్మర్ పల్లి, బతుకమ్మ:కమ్మర్‌పల్లి మండలం కేసీ తండా గ్రామపంచాయతీలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ పాల్గొన్నారు. ఆయా తండాలలో జగదాంబ మాయి, సేవాలాల్ మహారాజ్‌లను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గిరిజన సోదర సోదరీ మణులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని వారిని ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. తీజ్ పండుగ గిరిజన బంజారా సమాజానికి ఎంతో ప్రత్యేకమైన పండుగ అని అన్నారు.గిరిజన సమాజం ఐక్యత, సంప్రదాయాలు, సంస్కృతికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను తరతరాలకు కొనసాగిస్తూ భావితరాలకు అందించడం అభినందనీయమన్నారు. బంజారా సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అకాక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన పెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు

# నారాయణ స్కూల్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నగరంలోని సుభాష్ నగర్ లో గల నారాయణ స్కూల్ బ్రాంచ్ లో రక్షాబంధన్ పండుగను గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఎంతో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ వేడుకలకు నారాయణ స్కూల్ ఏజీఎం సూర్యవంశీ శివాజీ పటేల్ ప్రత్యేకంగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మరో అతిథిగా ఎస్సై షరీఫ్ ని ఏజీఎం సాదరంగా స్వాగతించి విద్యార్థులతో కలిసి రక్షాబంధన్ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ముఖ్య అతిథిలు ఎస్సై షరీఫ్ తో పాటు ఏజీఎం శివాజీలకు రాఖీలు కట్టి తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏజీఎం సూర్యవంశీ శివాజీ మాట్లాడుతూ రక్షాబంధన్ కేవలం రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాదని, ఇది ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, రక్షణ సోదరభావానికి ప్రతీక అని అన్నారు. పండుగలు విద్యార్థుల్లో మానవీయ విలువలను పెంపొందించడంతో పాటు, భిన్నత్వంలో ఏకత్వం అనే గొప్ప సందేశాన్ని అందిస్తాయని తెలిపారు. మరో అతిథిగా ఎస్సై షరీఫ్ హాజరై మతాలకు అతీతంగా విద్యార్థులతో కలిసి రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. పిల్లలతో కలిసి రాఖీలు కట్టించుకుని, వారితో ఆనందాన్ని పంచుకున్నారు. ప్రేమ, సోదరభావం, మానవత్వమే అన్ని పండుగల అసలైన సందేశమని చాటి చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ చందన మాట్లాడుతూ విద్యార్థులకు పండుగల ప్రాముఖ్యతతో పాటు వాటి వెనుక ఉన్న మానవీయ విలువలను తెలియజేయడం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి పండుగ విద్యార్థుల్లో ప్రేమ, ఐక్యత, గౌరవం, సామాజిక బాధ్యతను పెంపొందించాలని ఆకాంక్షించారు. రంగురంగుల రాఖీలు, విద్యార్థుల చిరునవ్వులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. రాఖీ ఒక దారం కాదు?ప్రేమను,?బాధ్యతను, అనుబంధాన్ని కలిపే బంధం?అనే సందేశంతో నిర్వహించిన ఈ వేడుక విద్యార్థులకు మరపురాని అనుభూతిని అందించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# గర్జించిన ఉద్యోగులు

### ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు

### ధర్నాచౌక్ లో మహాధర్నా

### ప్రభుత్వ డిమాండ్లు ప రిష్కరించకపోతే

### ఆందోళన తప్పదు




నిజామాబాద్ , బతుకమ్మ : ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలులో అధికారుల అలసత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 2వ పే రివిజన్ కమిటీ నివేదిక అమలు, 6 పెండింగ్ డీఏల విడుదల, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు, ఈహెచ్ఎస్ ను పటిష్టంగా అమలు చేయాలని ఉద్యోగులు గర్జించారు. తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ లో ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, ఉద్యోగ జేఏసీ చైర్మన్ నాశెట్టి సుమన్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్)ను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉద్దేశించిన ఈహెచ్ ఎస్ ను ప్రభుత్వం మరింత పటిష్టంగా, సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు పెన్షనర్స్, వర్కర్స్ తదితరులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 2వ పే రివిజన్ కమిటీ (పీఆర్సీ) నివేదికను ప్రభుత్వం వెంటనే ప్రకటించి ఎలాంటి జాప్యం లేకుండా అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవితానికి ఆర్థిక భద్రత కల్పించే విషయంలో పెన్షన్ విధానం అత్యంత కీలకమైన జిల్లా ఉద్యోగ జేఏసీ?పేర్కొంది. ప్రస్తుతం అమల్లో ఉన్న కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ సీపీఎస్ ను రద్దు చేసిఉద్యోగులకు పాత పెన్షన్ స్కీమ్ ఓపీఎస్ ను పునరుద్ధరించాలని జిల్లా జేఏసీ?ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. ప్రత్యేకంగా 01-09-2004కు ముందు నియామకం/ నోటిఫికేషన్ సంబంధించిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తించేలా తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా శాఖ ఏకీకృత సర్వీసు నిబంధనలు రూపొందించాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 317జీవో బాధితులకు న్యాయం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మేనిఫేస్టో లో పెట్టిన విధంగా అంగన్వాడీ ఉద్యోగుల జీత భత్యాలు పెంచాలన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించి, రాష్ట్ర ఉద్యోగులలో నెలకొన్న ఆందోళనకు ముగింపు పలకాలని రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు విజ్ఞప్తి చేసింది. లేని పక్షంలో ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈరోజు నుంచి పీఆర్సీ నివేదిక విడుదలయ్యే వరకు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు అవుతామని ప్రభుత్వానికి తెలియజేశారు.

# ఐదు రోజుల పని దినాలు పి ఎల్ఐలో వివక్ష నిర్మూలన కోసం బ్యాంకు ఉద్యోగుల ధర్నా





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యు ఎఫ్ బీ యు) పిలుపు మేరకు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఐదు రోజుల పని దినాల విధానాన్ని వెంటనే అమలు చేయాలని, అలాగే పర్ఫార్మెన్స్ లింక్డ్ ఇన్సెంటివ్ (పి ఎల్ ఐ)లో నెలకొన్న వివక్షను తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం నిజామాబాద్ నగరంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం ఎదుట బ్యాంకు ఉద్యోగులు, అధికారులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, అధికారులు తమ నిరసన గళాన్ని బలంగా వినిపిస్తూ బ్యాంకు ఉద్యోగులకు ఐదు రోజుల పని దినాల విధానాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పి ఎల్ ఐ విధానంలో నెలకొన్న అసమానతలు, వివక్షను పూర్తిగా రూపుమాపి ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరింత ఉధృతమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా వెనుకాడబోమని యూనియన్ నాయకులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ బీఐఎస్ యా హెచ్ సీ ఏజీఎస్ గురునాథ్, శ్రీనివాస్, సుప్రీమ్, ఆఫీసర్స్ అసోసియేషన్ ఏజీఎస్ సింగరావు, సునీల్, సతీశ్, మనోజ్ సింగ్, వంశీ కృష్ణ, నరేష్, ఉదయ్, అన్వేష్, మధు, రాజు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో బ్యాంకు సిబ్బంది పాల్గొని తమ ఐక్యతను చాటారు. బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# ధాత విరాళం శ్రీవారి ఖాతలో జమ

### నిర్మాణం పనులు రూ. 5 లక్షలు,

### అన్నదానముకు రూ. 51 వెయ్యి విరాళం




భీమ్ గల్, బతుకమ్మ :శ్రీలింబాద్రి గుట్ట లక్ష్మీనృసింహస్వామీ వారి ఆలయ అభివృద్ధికి గాను దాత ఓమంపల్లి సుగుణ భూపతిరెడ్డి దంపతులు రూ. 5, 51,000 విరాళాన్ని అందించినట్లు ఆలయ ధర్మకర్త నంభి విజయసారథి తెలిపారు. ఆర్మూర్ మండలం మంథని గ్రామానికి చెందిన పుణ్య దంపతులు గురువారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గుట్టపై జరిగే నిర్మాణం పనులకు గాను రూ. 5 లక్షలు, అన్నధాన నిర్వహణకు రూ. 51 వెయ్యి విరాలాన్ని అందజేసినట్లు ఆయన వివరించారు. అట్టి విరాళం సొమ్మును శ్రీవారి బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లు విజయసారథి వెల్లడించారు.

# వరంగల్‌లో మైన్స్ అధికారిపై ఏసీబీ దాడులు



వరంగల్, బతుకమ్మ :వరంగల్ మైన్స్ అండ్ జియాలజీ శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా, డిప్యూటీ డైరెక్టర్ ఎఫ్ఏసీగా పనిచేస్తున్న బొజ్జ జయరాజుపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదైంది.ఏసీబీ అధికారులు గురువారం 8 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా.. సుమారు రూ.3.06 కోట్ల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో హైదరాబాద్ బోడుప్పల్‌లో భవనం, ఫ్లాట్లు, పలు ప్రాంతాల్లో ప్లాట్లు, 3.21 ఎకరాల వ్యవసాయ భూమి, నగదు, బ్యాంకు డిపాజిట్లు, వాహనాలు, 629 గ్రాముల బంగారు ఆభరణాలు తదితరాలు ఉన్నాయి. అధికారికి చెందిన డ్రైవర్ ఖాతా నుంచి ఆయన కుమార్తె ఖాతాకు సుమారు రూ.24.80 లక్షలు బదిలీ అయినట్లు ఏసీబీ గుర్తించింది. ఈ లావాదేవీలపై దర్యాప్తు కొనసాగుతోందని ఏసీబీ వెల్లడించింది. మరిన్ని ఆస్తులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.